**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.07.12.2018.**

# <u>దోపిడీ, ఇంటి దొంగతనాలకు పాల్పడిన మూడు కేసులలో నిందితునకు నాలుగు నెలల జైలు శిక్ష విధించిన న్యాయస్తానం</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని 1) మాచవరం పోలీస్‌స్టేషన్ **క్రైం.నెం.80/2015 సెక్షన్ 394 ఐ.పి.సి, సిసి.నె.241/2018,** 2) మాచవరం పోలీస్‌స్టేషన్ **క్రైం.నెం.533/2017 సెక్షన్ 457, 380 ఐ.పి.సి, సిసి.నె.1214/2018,** 3) మాచవరం పోలీస్‌స్టేషన్ **క్రైం.నెం.497/2017 సెక్షన్ 380 ఐ.పి.సి, సిసి.నె.1520/2018** కేసులలో నిందితుడైన విజయవాడ, సత్యన్నారాయణపురం, ముత్యాలంపాడుకు చెందిన నున్న అశోక్ కుమర్(20)పై ది.07.12.2018న 1వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం అంగీకరించినందున నిందితునకు మూడు కేసులలో నాలుగు నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

**క్రైం.నెం.80/2015 సెక్షన్ 394 ఐ.పి.సి** కేసుకు సంబంధించి ప్రకాశం జిల్లాకు చెందిన దుర్గా ఉమా మహేశ్వర రావు అను అతను ది.29.01.2017వ తేది తెల్లవారు జామును 1.45 గంటల సమయంలో విజయవాడ తన బందువుల ఇంటికి వెళ్ళు చుండగా మార్గమంధ్యలో స్వీట్ మ్యాజిక్ సమీపంకు వచ్చు సరికి పై నిందితుడు మరియు మరో ఇద్దరు వ్యక్తులతో బైకుపై వచ్చి అగ్గి పెట్టి ఉందా అని అడిగి మెడమీద కొట్టి మెడలోని బంగారు చైన్ మరియు నగదు దొంగిలించుకుని పోవడం జరిగింది.

**క్రైం.నెం.533/2017 సెక్షన్ 457, 380 ఐ.పి.సి** కేసుకు సంబంధించి విజయవాడ, రామచంద్రానగర్‌కు చెందిన చిక్కాల సుబ్రహ్మణ్యం అను అతను ది.23.09.2017న బందువుల వివాహం సందర్భంగా పాలకొల్లు వెళ్ళగా ది.27.09.2017న ఉదయం ఇంటి ప్రక్కన ఉన్నటువంటి తన చెల్లెలు ఫోన్ చేసి ఇంటికి వేసినటు వంటి తాళాలు విరగ కొట్టి ఉన్నాయని చెప్పగా వెంటనే రామచంద్రాపురం ఇంటికి వచ్చి చూడగా పై నిందితుడు మరియు మరో వ్యక్తితో కలసి తాళాలు విరగకొట్టి ఇంటిలోని బంగారం మరియు నగదును దొంగిలించడం జరిగింది.

**క్రైం.నెం.497/2017 సెక్షన్ 380 ఐ.పి.సి** కేసుకు సంబంధించి విజయవాడ, కాకర్లవారి వీధి, చుట్టుగుంటకు చెందిన పత్తి సీతమ్మ అను అమె ది.05.09.2017వ తేది ఉదయం 7 గంటల సమయంలో తలుపుల దగ్గరకు వేసి ఇళ్ళలో పాచి పనులు చేయుటకు వెళ్ళి తిరిగి 8.30 గంటలకు ఇంటికి వచ్చి చూడగా ఇంటిలోని బీరువాను తెరచి ఉండగా పై నిందితుడు మరియు మరో వ్యక్తితో కలసి ఇంటిలోకి ప్రవేసించి బంగారం మరియు సెల్‌ఫోన్‌ను దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన మూడు దొంగతనాలపై బాదితులు మాచవరం పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేసి మూడు కేసులలో నిందితుడైన నున్న అశోక్ కుమర్(20)ను అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన నున్న అశోక్ కుమర్(20) న్యాయ స్థానంలో నేరం అంగీకరించినందున 1వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ పి.బాల వెంకట కోటేశ్వర రావు గారు ది.07.12.2018న నిందితునకు మూడు కేసులలో నాలుగు నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---